జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 17-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 457 పేజీలు: 4 వెల : రూ.7



## రేషన్ బియ్యం.. స్వాహా!

* గోదాముల నుంచి డిపోలకు సక్రమంగా చేరని రేషన్ బియ్యం
* 50 కేజీల బస్తాకు సుమారు 3 కిలోల తరుగు
* ఆ భారం తమపై పడుతోందని డీలర్ల ఆవేదన
* మిగులు బియ్యం ఒడిశాకు గుట్టుగా తరలింపు
* చోద్యం చూస్తున్న పౌర సరఫరాల శాఖాధికారులు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16 (వార్త):** గోదాముల నుంచి డిపోలకు సరఫరా చేసే రేషన్ బియ్యం బస్తాల్లో తరుగు వస్తోందని డీలర్లు ఆరోపిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తోంది. ప్రతీ నెల పౌరసరఫరాల గోదాముల నుంచి ఎంఎల్‌ఎస్ పాయింట్‌కు బియ్యం తరలిస్తారు. అక్కడి నుంచి రేషన్ డిపోలకు బియ్యం రవాణా చేస్తారు. వాటిని డీలర్లు కార్డుదారులకు పంపిణీ చేస్తారు. ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియదు కానీ, ప్రతీ నెలా రేషన్ డీలర్లు వద్దకు వచ్చేసరికి 50 కిలోల బస్తాకు సుమారు రెండు నుంచి మూడు కేజీల బియ్యం తరుగువస్తోంది. గోనెసంచె బరువు సుమారు 580 గ్రాములు ఉంటుంది. దీనికి సంబంధించి అదనంగా బియ్యం రావాల్సింది పోయి తరుగు వస్తోందని, ఆ భారం తమపై పడుతోందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా, తమ సమస్యకు పరిష్కారం చూపడం లేదని వాపోతున్నారు.




జిల్లాలో 1,625 రేషన్ డిపోల పరిధిలో 6,35,471 రేషన్‌కార్డులు ఉన్నాయి. 18,80,952 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ప్రభుత్వం డిపోల ద్వారా ప్రతీ నెలా 5 కిలోల బియ్యం చొప్పున 94,04,760 కిలోలు పంపిణీ చేస్తోంది. కాగా, క్వింటాకు 5 నుంచి 8 కిలోల బియ్యం తగ్గుతున్నాయని, అవి ఎక్కడికి వెళ్తున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పౌరసరఫరాలశాఖ ప్రక్షాళనకు చర్యలు చేపట్టింది. గతంలో ఉన్న ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ నిలిపివేసి డిపోల్లో డీలర్ల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేస్తోంది. అయినప్పటికీ కొంతమంది అధికారుల తీరు మారడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తూకం వేయకుండానే..**

ప్రతీ మండలస్థాయిలోని ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలున్నాయి. వేబ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాల్లో తూకం వేసి రేషన్ డిపోలకు వెళ్లే ట్రాక్టర్లలో లోడింగ్ చేయాలి. కానీ కొన్నిచోట్ల తూకం



వేయకుండానే బస్తాలు లోడింగ్ చేసి డిపోలకు తరలిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ బియ్యం డిపోలకు చేరి తూకం వేయగా తరుగు కనిపిస్తోందని డీలర్లు పేర్కొంటున్నారు. దీనిపై అడిగితే.. రేషన్ కోటా మేరకే వేబ్రిడ్జిపై తూకం చూపి రశీదు ఇస్తామని సిబ్బంది చెబుతున్నారు. సీఎస్‌డీటీలు, ఆర్‌ఐ స్థాయి అధికారులు ఇన్‌చార్జిలుగా గోదాములను సక్రమంగా పర్యవేక్షించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది కళాసీలకు ఆ బాధ్యత అప్పగించడంతో అక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. తరుగు వస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ బియ్యమే ఆంధ్రా-ఒడిశా సరిహద్దు మిల్లుల్లో నిల్వ చేస్తూ ఒడిశాకు వాహనాల్లో గుట్టుగా తరలిపోతోంది. ఇకనైనా విజిలెన్స్ అధికారులు స్పందించి రేషన్ డీలర్లకు పంపిణీ కాకముందే తగు చర్యలు చేపడితే బియ్యం తరుగుదల అరికట్టవచ్చని కొందరు డీలర్లు పేర్కొంటున్నారు.



## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

**మందస, సెప్టెంబరు 16(వార్త):** ప్రమాదానికి గురైన ఓ పేద కుటుంబానికి చెందిన జనసేన సాయమందించింది. వజ్రపుకొత్తూరు మండలంలోని చినడోకులపాడు గ్రామానికి చెందిన మెట్ట దుర్గాప్రసాద్‌కు ఇటీవల విజయనగరం సమీపంలో ఆక్సిడెంట్ అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీశ్రీశ్రీపెద్దమ్మతల్లి సహాయక సంఘం(భావనపాడు) నాయకులు ఆ కుటుంబానికి రూ.12వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గౌరకల రామారావు, గౌరకల అప్పలరాజు, కె.లక్ష్మణరావు, వినోద్, సాయితో పాటు వజ్రపుకొత్తూరు జనసేన నాయకులు రిషి, వడ్డి బాలకృష్ణ, కూర్మారావు, రామకృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.



# ఏ మాధ్యమంలో చదవాలనే స్వేచ్ఛ విద్యార్థికి లేకపోతే ఎలా?

**-ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ**

**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 16(వార్త):** ఏ మాధ్యమంలో చదువువాలనే స్వేచ్ఛ విద్యార్థికే ఉండాలని, కానీ ఏ భాషలో చదవాలో పాలకవర్గం నిర్దేశించాలనుకోవడం ఆ విద్యార్థి హక్కును కాలరాయడమేనని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ అన్నారు. ఆయన లక్ష్మీనర్సుపేట మండలంలో డొంకలబడవంజ, కవిటి, కొమ్ముపలస, బొడ్డవలస, ధనుకువాడ, గొట్టిపల్లి, బసవరాజుపేట, రోటరీ నగర్, తాయమాంబపురం మొదలగు పాఠశాలను సందర్శించి విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముపలస నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెద్ద ఎత్తున టీచర్ పోస్టులను రీఅపోర్షన్ చేసి పోస్టులను తగ్గించుకునే కుట్రలో భాగంగా తెలుగు మీడియంని రద్దు చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అయినా తెలుగు మీడియం పునరుద్ధరిస్తుందని ఎంతో నమ్మకంతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆశలు అడియాసలు అయ్యాయన్నారు. జాతీయ విద్యా విధానంలో మాతృభాషలను ప్రోత్సహించమని కేంద్ర ప్రభుత్వం చెబుతుంటే కేంద్రంలోను ఇక్కడ అదే ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న వీరు మాత్రం తెలుగు మీడియం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తెలుగు రాష్ట్రంలో తెలుగులో చదువుకునే హక్కు పిల్లలకు దూరం చేయడం ప్రభుత్వానికి ఎంత మాత్రం తగదని చైనా, జపాన్ వంటి దేశాలు మాతృభాషలో విద్యాబోధన కొనసాగిస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని అట్లాంటప్పుడు ఇక్కడ మాత్రం పాలకులు పరాయి భాషకై వెంపర్లాడుతూ మాతృభాష పట్ల నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం ప్రభుత్వానికి తగదని, ఇంగ్లీష్ మీడియంకు సమాంతరంగా తెలుగు



మీడియం ను పిల్లలకు అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పదో తరగతి విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించాలని తెలుగు మీడియంను విద్యార్థి ఐచ్చికంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల నాయకులు పి.రామకృష్ణ,ఏ.వెంకట్ ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓజోన్ డే వేడుకలు



**వీరఘట్టం, సెప్టెంబరు 16(వార్త):** ఓజోన్ డే సందర్భంగా మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మండలంలోని కత్తులకవిటీ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు పైల సుధారాణి, వీరఘట్టం బాలికోన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ నాగమణి, బాలురు స్కూల్లో ప్రధానోపాధ్యాయులు సొంబుర ఆధ్వర్యంలో ఓజోన్ డే ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , నేడు పర్యావరణం రకరకాల కారణాలవల్ల కలుషితం అవుతుందనీ గాలి , నీరు కలుషితం అవుతుందనీ, అలాగే రానున్న భవిష్యత్తు తరాలు వాతావరణ కాలుష్యంలో చిక్కుకుంటే అనేకమైనటువంటి అనర్థాలు ప్రబలుతాయి కాబట్టి ప్రతి ఒక్కరుమొక్కలను



నాటి కాలుష్యాన్ని నివారించాలని వారు పిలుపునిచ్చారు , ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి దానికి బదులుగా కాగితము మరియు వివిధ పదార్థాలరీసైక్లింగ్ యొక్క విశిష్టతను వారు విద్యార్థులకు తెలియజేశారు, మొక్కల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ఇంటిదగ్గర పాఠశాలలో పొలాల్లో,మొక్కలు నాటమని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రీన్ పాస్పోర్ట్ విధానాన్ని విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు అన్ను వెంకట్రావు తెలియజేశారు ఈ సందర్భంగా మొక్కలు నాటడం తో పాటు ర్యాలీ ని కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఅన్ను. వెంకటరావు, జి లక్ష్మణరావు జి శ్రీనివాసరావు, జి రామారావు, ఐ ,గంగాధర్, జిఅశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గంజాయితో ఇద్దరి అరెస్టు

**పలాస, సెప్టెంబరు 16(వార్త):** కాశీబుగ్గ రైల్వే జంక్షన్ వద్ద మంగళవారం పదిన్నర గంటలకు అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను కాశీబుగ్గ ఎస్సై నరసింహమూర్తి గుర్తిం చి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 16 1/2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు సీఐ సూర్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు. హేమంత్ సబర్, కేశబ్ సబర్, వీరిద్దరూ బంధువులని తెలిపారు. వీరు ఒడిసాలో గంజాయి పంట సాగు చేస్తున్న జును హేన్సా వద్ద సంజ రోహిత్ మధ్యవర్తిగా ఉండి వీరికి నగదు ఇప్పిస్తానని చెప్పి ఈ గంజాయిని అందజేశారు. వీరిని అరెస్ట్ చేసి రూ.3650. రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కోర్టుకు తరలిస్తున్నట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

## నేడు జి.సిగడాం మండల సమావేశం

**జి.సిగడాం, సెప్టెంబరు 16(వార్త):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించునున్నట్లు ఎంపీపీ మీసాల సత్యవతి ఎంపీడీఓ జి.రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సంభదిత అదికారులు పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరుకావాలని చెప్పారు.

## క్రీడల్లో రాణించిన కేజీబీవీ విద్యార్థినులు



**మందస, సెప్టెంబరు 16(వార్త):** కస్తూరిబాగాంధీ విద్యాలయం విద్యార్థినిలు విద్య, క్రీడలలో ప్రతిభ చూపుతున్నారు. మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కేజీబీవీ విద్యార్థినులు ప్రిన్సిపల్ రఘుపాత్రుని వాసంతి ఆధ్వర్యంలో రాణిస్తున్నారు. ఏపీ టార్గెట్ బాల్ అసోసియేషన్ మూడవ సబ్ జూనియర్ బాయ్స్, గర్ల్స్ ఫస్ట్ మిక్స్ సబ్ జూనియర్ పోటీల్లో రాష్ట్ర సెకండ్, థర్డ్ స్థానాలను సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎన్.ఝాన్సీ, తొమ్మిదవ తరగతి చదువుతున్న చాందిని, కె.దీక్షిత, సీహెచ్ యమున ఈ విజయానికి కారకులయ్యారు. ఈ పోటీలు విశాఖపట్నంలోని అరిలోవలో జరిగాయి. అదే విధంగా శ్రీకాకుళంలో జరిగిన జూనియర్ అథ్లెటిక్స్ మీట్ లో రాష్ట్రస్థాయికు ఎ.పూర్ణిమ, ఎస్.సంధ్య, ఎస్. తపస్వి, ఎస్. సింధు. ఎంపిక కాబడ్డారు. ప్రతిభ చూపిన విద్యార్థినిలను ప్రిన్సిపల్ వాసంతి, పీఈటీ జి.సంతోషి, బి.భాగ్యలక్ష్మి, ఎల్.లలితకుమారి, ఎం.ఇంద్రావతి, ఎల్.లావణ్య, ఎస్.మీనా, పి.భవాని, బి.భాగ్యలక్ష్మి, ఎస్.భాగ్యలక్ష్మి, పి.పావని, బి.అశ్విని, ఆర్.ఉమాసుందరి, కె.వీరమణి, ఎస్.శ్రావణి అభినందించారు.

## ఘట్కా క్రీడలో ప్రతిభ చాటారు..

**నరసన్నపేట, సెప్టెంబరు 16(వార్త):** నరసన్నపేట మండలానికి చెందిన విశ్రాంత మిలటరీ ఉద్యోగులు బొమ్మాలి ఖగేశ్వరరావు, సూరపు సురేష్ ఘట్కా క్రీడలో ప్రతిభ చూపుతూ పిల్లలకు కూడా శిక్షణనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పంజాబ్ రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గట్కా' ఆటకు నరసన్నపేట ప్రాంతానికి పరిచయం చేసి, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని పథకాలు సాధించారు. 11 జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులతో పోటీ పడి అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి రెండో స్థానం సాధించారు. మొత్తం 8 గోల్డ్ మెడల్స్, 17 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ గెలుచుకొని శ్రీకాకుళం జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ విజయానికి శిక్షణనిచ్చిన ఖగేశ్వరరావు, సురేష్లను వైఎంసీఎ సెక్రటరీ 1 చిట్టిబాబు ప్రత్యేకంగా అభినందించారు. నరసన్నపేట పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు నాయకులు వీరిని అభినందించారు.

## మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 16(వార్త):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఈనెల 17న ఘనంగా నిర్వహిద్దామని బీజేపీ నేతలు తెలిపారు. మంగళవారం కోటబొమ్మాళి శివకేశవ ఆలయ ప్రాంగణంలో నాలుగు మండలాల అధ్యక్షులు కార్యకర్తల సమక్షంలో టెక్కలి నియోజకవర్గం నాయకులు అన్నెపు ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ప్రధాని మోదీ జన్మదిన కార్యచరణ కోసం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రావివలస ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మోడీ చిత్రపటానికి పాలాభిషేకం, రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపు, మొక్కల నాటే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు కొర్రై బాలకృష్ణ యాదవ్ పాటు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



**పలాస, సెప్టెంబరు 16(వార్త):** మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు అన్నారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన డివిజన్ స్థాయి క్రీడా ఎంపికలను ఏపీటీపీసీ చైర్మన్ వజ్జబాబురావు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలతోనే ఉన్నతా అవకాశాలు వస్తాయని, క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, పట్టుదల ఉంటే గెలుపు మీ సొంతమని అన్నారు. బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్ అంశాలలో క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగ మల్లేశ్వరరావు, డొక్కరి శంకరరావు, కొరికాన శంకర్రావు, టి.రవిశంకర్ గుప్తా, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. రాజ్యలక్ష్మి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తారక్, డివిజన్ స్థాయి కోఆర్డినేటర్ పి.తవిటయ్య, రాష్ట్ర అథ్లెటిక్స్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కే హరిబాబు, జిల్లా టెన్నికాయిట్ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి మల్లా సంతోష్ కుమార్, ఎస్.వి.జోగారావు, వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్, పద్మలోచనం, కే పి రెడ్డి, పి.గజేంద్ర, ఎస్ రామారావు, ఎస్ చంద్రశేఖర్, బి శంకర్రావు, ఆర్.శ్రీనివాసరావు, జి లోకేష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## జీవన జ్యోతి, సురక్ష బీమా యోజనతో ఆర్థిక భరోసా


**కోటబొమ్మాళి, సెప్టెంబరు 16(వార్త):** బ్యాంక్ లో పొదుపు ఖాతా దారులు అందరూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన లో చేరితే అనుకోని ప్రమాదం జరిగినా కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ షేక్ అజ్మత్ అన్నారు. మంగళవారం మండలం లోని చిన్న హరిచంద్ర పురం గ్రామం లో ఏపీ జీవీబీ జర్జంగి బ్రాంచ్ ఆధ్వర్యం లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు లో అతి తక్కువ వడ్డీతో బంగారం, వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బ్యాంకింగ్ సేవలను తెలుసుకోవాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవ్వకూడదన్నారు. ఏటీఎం లలో కూడా అపరిచిత వ్యక్తులకు ఏటీఎం పిన్ నెంబర్ చెప్పకూడదని , ఏటీఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు



సంవత్సరానికి రూ. 436 కట్టి జీవన జ్యోతి బీమా తీసుకుంటే అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ. 2 లక్షలు ఆర్థిక భరోసా ఉంటుందని , అలాగే రూ. 20 సురక్ష బీమా యోజన పథకం లో చేరితే మరో రూ. 2 లక్షలు మొత్తం నాలుగు లక్షల రూపాయల ఆర్థిక భరోసా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ బ్యాంకింగ్ సేవలను వినియోగించు కోవాలని తెలిపారు. పలు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ సిబ్బంది బి. దుర్గా ప్రశాంత్, పార్వతీశ్వరరావు, ఐ. వరప్రసాద్, గ్రామ పెద్దలు ఉప్పాడ జయరాం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాల అధిరోహించేలా చేయడమే లక్ష్యం

**మెళియాపుట్టి, సెప్టెంబర్ 16 (వార్త):** ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాల అధిరోహించేలా చేయడమే తమ లక్ష్యమని ఆ దశగానే ముందుకు సాగుతున్నామని ప్రధానోపాధ్యాయురాలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె. అరుణకుమారి అన్నారు. పరుశురాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని నందవ గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం జి.ఇ.స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.అరుణ కుమారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అర్హులందరికీ ఇళ్లు



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 16(వార్త):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 అంగీకార్ 2025 కింద పట్టణ ప్రాంతాల్లో అర్హులైన వారికి పక్క గృహాలు మంజూరు చేయనట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ చెప్పారు. ఈ మేరకు రూపొందించిన అవగాహన కరపత్రిక, మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సొంత ఇల్లు లేని పేదలు వెంటనే ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవల్సిందిగా సూచించారు ఈ విషయం పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పీఎం జెవై 1.0 క్రింద గత ఏడాది లబ్ధి పొందిన వారి ఇల్లు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. మెప్మా, టిడ్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కార్డెన్ సెర్చ్

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 16(వార్త):** స్థానిక రూరల్ మరియు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. రూరల్ ఎస్ ఐ శ్రీనివాసరావు మండపల్లి లో తనిఖీ లు నిర్వహించారు. 16 వాహనాలు సీజ్ చేశారు. టౌన్ ఎస్ ఐ ఎం ముకుంద రావు బెల్లు పడా కాలనీ లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదుపురం చర్చి వద్ద కాలువ నిర్మించండి



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 16(వార్త):** ఈదుపురం ఒడియా చర్చి ముఖ ద్వారము వైపు రోడ్డు అనుకొని మురికి కాలువ లేనందున ఆనేక ఇబ్బందులు ఎదురవుతున్నావని ఫాస్టర్ బిమ్మో బెహేరా కోరారు. ఈ సమస్య పరిష్కారం కోసం మండల తహశీల్దార్ వెంకట్రావుకి, ఎంపిడిఓ రామారావుకి ఆంధ్ర ప్రదేశ్ క్రిష్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ప్రత్తి అన్వేష్ వినతిపత్రం అందజేశారు., అధికారులు సానుకూలంగా స్పందించిరి, పరిష్కారం తొందరగా చేస్తాము అని తెలియ జేశారు, అనేక మంది దైవ సేవకులు పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు..పచ్చదనమే ముద్దు..!



**పలాస, సెప్టెంబరు 16(వార్త):** అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా కాశిబుగ్గ పలాస మున్సిపాలిటీ పరిధిలో గల చిన్నబడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వద్దు... పచ్చదనమే ముద్దు.. అనే దృశ్య నాటిక.. ప్రదర్శించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులకు వివిధ రకాలమొక్కల పంపిణీ జరిగింది. ఈసందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ లో భాగంగా ఓజోన్ పొర రోజు రోజుకి దెబ్బతింటుంది. దీనికి ప్రధానంగా కాలుష్యం పెరిగిపోవడం.. వాహనాలు వాడకం. ఏసీలు, ఫ్రిజ్జులు, పరిశ్రమల నుంచి రసాయనాలు విడుదల.. ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడం. వీటన్నిటిని సమతుల్యం చేయడానికి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రావు,ఉమా మహేశ్వరరావు, గోవింద రాజులు, నాగేశ్వరరావు, షణ్ముఖరావు, మన్మధరావు, జయలక్ష్మి, దుర్గారావు, పలాస యూత్ అసోసియేషన్ నక్క అనిల్ కుమార్, గ్రీన్‌ఆర్మీ సభ్యులు కె నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లేడు ఆకుల ద్రావణం తయారీపై అవగాహన

**సారవకోట, సెప్టెంబరు 16(వార్త):** తొగిరి గ్రామం లో సోమవారం నాడు జిల్లేడు ఆకులతో ద్రావణం తయారీ విధా నాన్ని వ్యవసాయ శాఖ సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రవాడ. రాము పొలం వద్ద మహిళా సంఘాల సభ్యుల మరియు రైతుల తో జిల్లేడు ఆకుల ద్రావణం 200 లీటర్ల నీటిలో 20 కేజీల జిల్లేడు ఆకులు, 10 లీటర్ల ఆవుముత్రము 48 గంటలు ఉంచినట్లయితే తయరుగును అని వివరించారు.ఇది వరి లో పీకపురుగు, దోమ రాకుండా అరికడుతుంది. నత్రజని, భాస్వరం, పొటాషి ద్రావణంలో కలిగివుంటుంది. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం వి హెచ్ఎ వి.ప్రవీణ (కిన్నెరవా) బుడితి యూనిట్ ఇన్చార్జి పి.మోహనరావు, తోగిరి ఐ సి ఆర్ పి వి ప్రకాష్ రైతులు పాల్గొన్నారు.

## విక్రమపురంలో పైడిమారమ్మ వారాలు



**వీరఘట్టం, సెప్టెంబర్16 (వార్త):** విక్రమపురం గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ మాచర్ల మహేష్ ఆధ్వర్యంలో పైడిమారమ్మ వారాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. సర్పంచ్ మహేష్ ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, మాచర్ల రాజశేఖర్ తదితరులు పర్యవేక్షించారు

# భక్తులకు అసౌకర్యం కలగనీయొద్దు



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 16(వార్త):** ఈనెల 23 నుంచి 25 వరకు కొత్తమతల్లి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులంతా కృషి చేయాలని టెక్కలి ఆర్‌డీవో ఎన్. కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు కేంద్ర, రాష్ట్ర మంత్రులు అమ్మవారి దర్శిణానికి వస్తున్న నేపథ్యంలో అధికారులంతా అగు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడలు గత సంవత్సరం వరకు పురుషులతోనే కబడ్డీ పోటీలు నిర్వహించటం జరుగుతుండేదని, ఈ సంవత్సరం పురుషులు, మహిళలతో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. జాతర సందర్భంగా హెలిటూరిజం నిర్వహించటం జరుగుతుందని దానికి సంబందించి అమ్మవారి ఆలయం ఎదురుగా ఒక ప్రైవేటు స్థలంలో హెలిప్యాడ్ గుర్తించటం జరిగిందన్నారు. అయితే టిక్కెట్ ధర మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్ణహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. రోజుకు 250 మంది మాత్రమే హెలికాప్టర్ రైడిరగ్ జరుగుతుందని మూడు రోజులు సుమారు 1000 మంది మాత్రమే హెలికాప్టర్ ఎక్కే అవకాశం కలుగుతుందని దీనికి పెద్దలంతా అలోచించి తగు సహకారం అందివ్వాలని ఆయన కోరారు. డీఆర్‌డీఏ పీడీ ఆద్వర్యంలో కొత్తపేట నుంచి కోటబొమ్మాళి పెద్ద చెరువు వరకు సుమారు రెండు కిలోమీటర్లు వరకు శోభయాత్ర నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్నదానం గురువారం మాత్రమే ఎక్కువ భక్తులకు అన్నదానం జరిపించటకు సన్నాహాలు చేశామని మరో రెండు రోజులు కూడా అన్నదానం చేయటానికి ఉన్నతాధికారుల ఆదేశాలుపై ఆదారపడి ఉంటుందని ఆయన అన్నారు. క్రీడామైదానంలో లేజర్‌షో వేయటం జరుగుతుందని అదే సమయంలో ఆ ప్రాంతంలోనే ఒక ఎకర ప్రాంతంలో ఆహారపదార్థాలు అందివ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు. మూడు రోజులు జరిగే ఉత్సవాలకు సుమారు రూ. 3 కోట్లు వరకు ఖర్చు అవుతుందని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేస్తే ఉత్సవాలకు మరింత బలం చేకూరుతుందని ఆయన తెలిపారు. అలాగే ఉత్సవాలకు సంబందించిన గోడ పత్రికను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యుష, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డ్వామాపీడీ సుధకార్‌బాబు, అరసవెల్లి డీసీ ప్రశాంత్ పట్నాయక్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, రోడ్లు భవనాలు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలకు సంబందించిన ఉన్నతాధికారులతో పాటు తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, అలయ పాలక కమిటీ అద్యక్షుడు కె. చిన్నగోవింద్, టిడిపి నాయకులు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, కల్లి లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర భూమికి రక్షణ కవచం




**పలాస, సెప్టెంబరు 16(వార్త):** ఓజోన్ పొర భూమికి ఒక రక్షణ కవచం లాంటిదని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వెంకటలక్ష్మి అన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని క్షీణతకు కారణాలు, పర్యావరణ పరిరక్షణ కోసం మనం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఓజోన్ పొర భూమికి ఒక రక్షణ కవచం లాంటిదని, సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలను అడ్డుకుంటుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, కాలుష్యం నియంత్రించడం వంటి పర్యావరణ అనుకూల అలవాట్లను అలవర్చుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడు హేమాచలం, రసాయన శాస్త్ర అధ్యాపకుడు పి.వి. సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, లైబ్రేరియన్ నరసింహులు కూడా ప్రసంగించారు. ఓజోన్ పొరను రక్షించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని, దీని కోసం నిరంతరం కృషి చేయాలని వారు విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా ఓజోన్ పొర ప్రాముఖ్యతపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు ఈ-క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బందితో పాటు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా క్షౌర వృత్తి దినోత్సవం




**కోటబొమ్మాళి, సెప్టెంబరు 16(వార్త):** సమాజంలో అత్యంత ప్రాధాన్యత క్రమమైన క్షౌర వృత్తిని అన్ని జాతీయ ప్రభుత్వాలు గుర్తించి ప్రపంచ క్షౌరవృత్తి దారుల దినోత్సవం (వరల్డ్ బార్బర్‌డే) గా సెప్టెంబర్ 16 తేదీని జరుపుకుంటున్నారని అందుకు ప్రతీ నాయీ బ్రహ్మణులు ఘనంగా జరుపుకోవాలని జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు నౌగాపు నాగరాజు అన్నారు. మంగళవారం ప్రపంచ క్షౌరవృత్తి దారుల దినోత్సవం సందర్భంగా అయన కోటబొమ్మాళి నాయీబ్రహ్మణ కమ్యూనిటీ భవనంలో నాయీబ్రహ్మణులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కోటబొమ్మాళి నాయీబ్రహ్మణ కమ్యూనిటీ హాల్‌లో మండల నాయీబ్రహ్మణలతో క్షౌరవృత్తిదారుల దినోత్సవం నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో ఎన్నో వెనుకబడిన కులాలు, కృలవృత్తులు ఉన్నప్పటికీ ఒక్క నాయీ బ్రాహ్మణ కులాని ప్రపంచ దినోత్సవంగా అప్పటి ప్రభుత్వాలు గుర్తించటం అనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో చిగురువలస కనకరాజు, రామారావు, వీరాస్వామి, తెలగవలస మోహనరావు, వెంకటేష్, సుశీల, లక్ష్మి, రాజేశ్వరి, రవణమ్మ పాల్గొన్నారు.

# పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు



**మందస, సెప్టెంబరు 16(వార్త):** కొంకడాపుట్టి పంచాయతీలో గల సంధిగాం గ్రామంలో మందస పశువైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. అంటువ్యాధి కావడంతో ఒక పశువు నుండి మరో పశువుకు కలుషిత నీరు, మేత వలన సోకుతుందన్నారు. వ్యాధి బారిన పడిన పశువులు తీవ్ర జ్వరంతో బాధ పడుతుంటాయన్నారు. నోటిలో, కాళ్ళ గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయన్నారు. నోటి నుండి తీగలు, మాదిరి చొంగ కారుతూ తిండి మాని నీరసిస్తాయని, వ్యాధి బారిన పడిన పశువులలో పాల దిగుబడి తగ్గడం, చూడి పశువులు ఈసుకుపోవడం, పనిసమర్థ్యం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. వ్యాధి సోకిన తరువాత వైద్యం ఆలస్యం చేస్తే పశువులు చనిపోయి, రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందన్నారు. మండలంలో గల అన్ని గ్రామాలలో ఈ వ్యాధి రాకుండా వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా వేస్తున్నామని, పాడిరైతులు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉంటూ, పశుసంవర్ధకశాఖ సిబ్బంది ద్వారా వేస్తున్న ఈ టీకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మంగళపాత్రో, మాలతి మురళితో పాటు సిబ్బంది ధర్మేంద్ర, రవి, పురుషత్తం, పాడి రైతులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శ్రీముఖలింగం దాడి కేసుపై చర్యలు తీసుకోండి



**జలుమూరు, సెప్టెంబరు 16(వార్త):** శ్రీముఖలింగంలో ఆలయం దగ్గర తనపై జరిగిన దాడి కేసులో సాక్షులు చింతం రాంబాబు, గుంట కర్ణువీరుడుని పదే పదే బెదిరిస్తున్నారని బాధితుడు నాయుడుగారి రాజశేఖర్ ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేశారు. స్థానిక జలుమూరు పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు ఎఫ్.ఐ.ఆర్ రిజిస్టర్ చేసి కేసు చేసినప్పటికీ రెండు నెలలు దాటిపోయిన ఇప్పటివరకు ఆ ఏడుగురికి ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేయలేదు అని ఎస్పీకి వివరించగా, ఎస్పీ తక్షణమే జలుమూరు ఎస్సై కి ఆ ఏడుగురి పై బైండోవర్ చేయడంతో పాటు చార్జి షీట్ త్వరగా పూర్తి చేయాలి అని ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలల రక్షణకే రణభేరి

**నరసన్నపేట, సెప్టెంబరు 16(వార్త): పలాస, సెప్టెంబరు 15(వార్త):** ప్రభుత్వ పాఠశాల రక్షణ కోసం ,విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రణభేరి కార్యక్రమం జరుగుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన నరసన్నపేటలో విలేఖరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా సాల్ట్ పథకాన్ని విద్యారంగంలో తీసుకువచ్చి పాఠశాల విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని, అదే పథకాన్ని కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని విమర్శించారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఒక అక్షరం కూడా చెప్పే అవకాశం ఈ ప్రభుత్వం ఇవ్వటం లేదని విమర్శించారు. ప్రపంచ బ్యాంకుకు గణాంకాలు ఇవ్వడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య వస్తుందా అని సూటిగా ప్రశ్నించారు. విద్యా శక్తి కార్యక్రమం ఇప్పుడు పిల్లలు అక్షరాలు నేర్పడం కాకుండా ఆన్లైన్ లో అప్లోడ్ చేయటంగా మారిపోయిందని విమర్శించారు. బోధనకు మాత్రమే



పరిమితం చేయాల్సిన ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలు చుట్టూ తిప్పుతూ ప్రభుత్వ పాఠశాలల నుంచి పిల్లలు బయటికి వెళ్ళటానికి కారణం ప్రభుత్వం, ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు అని ఘాటుగా విమర్శించారు. ఇప్పటికైనా బోధన కోసం మాత్రమే ఉపాధ్యాయులను ఉపయోగించాలని బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని, సెల్ ఫోను లేని పాఠశాల ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఆర్. మోహనరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్‌కుమార్, జిల్లా అధ్యక్షులు ఎల్.బాబూరావు, రాష్ట్ర నేతలు కార్యవర్గ సభ్యులు గుంట కోదండరావు, రాష్ట్ర కౌన్సిలర్ బల్ల చిట్టిబాబు, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్ వెంకటాచలం, పలాస మండల అధ్యక్ష, కార్యదర్శులు తమ్మినాన జయరాం, ఎస్వీ రమణ, కరజాడ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు టీ వీ రమణ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. గిరిధర్, టి సుధీర్, రాజేష్, ఉమాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పంటల ఈకేవైసీ తక్షణమే పూర్తి చేయాలి

**జలుమూరు, సెప్టెంబరు 16(వార్త):** నిర్దేశిత గడువులోగా పంటల ఈకేవైసీ పూర్తిచేయాలని పాగోడు సర్పంచ్ దామ మన్మధరావు అన్నారు.జలుమూరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదులో వినతిపత్రం అందజేశారు. గడువులోగా ఈ కేవైసీ పూర్తి చేయకపోతే రైతులు ఆర్థికంగా నష్టపోతారన్నారు. కాబట్టి తక్షణమే ఈకేవైసీ పూర్తి చేయాలని లేకపోతే వ్యవసాయ అధికారులే బాధ్యత వహించాలన్నారు. రైతులందరికీ ఎరువులు అందజేయాలని సూచించారు.

## 22 నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 16(వార్త):** గ్రామ దేవత స్వేచ్ఛ వతి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నారు. 2 న విజయదశమి 3 న నిమజ్జనం ఉంటుందని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. తొమ్మిది రోజుల పాటు అమ్మవారు మహాగౌరి, సిద్ధిదాత్రి, కూష్మాండ, కాళరాత్రి, శైల పుత్రి, బ్రహ్మ చరిణి,చంద్ర ఘంట, స్కంద మాత, కాత్యాయని రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు.



# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, సెప్టెంబరు 16(వార్త):** గాలికుంటు వ్యాధి నివారణకు పాడి రైతులకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని ఈ వ్యాధి సోకితే దాని నివారించేందుకు ఎన్నో ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో కత్తిరివానిపేట గ్రామంలో పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు టీకాలు అందించారు. ప్రభుత్వం వీటిని ఉచితంగానే అందజేస్తుందని ఆయా రైతులు పాడిపశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయిం చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు బి పద్మప్రియ అప్పలసూరి, ఓంకార్ మల్లేశ్వరరావు, పాడి రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు గుప్పిడిపేట విద్యార్థుల ఎంపిక



**పోలాకి, సెప్టెంబరు 16(వార్త):** పోలాకి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుప్పిడిపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు సంజన, సింధు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం గురుగుబెల్లి రాజశేఖర్ తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియంలో జరిగిన డివిజనల్ స్థాయి ఎంపిక పోటీల్లో వీరు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యా యులు జె. జోగారావు తెలిపారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 16 (వార్త):** నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్రటరీ సీఈవో జోహార్ ఖాన్ పిలుపునిచ్చారు. పాఠశాలలో ప్రతి తరగతికి ఇద్దరు మానిటర్స్ ( క్లాస్ లీడర్స్ ), బాలుర, బాలికల విభాగాలలో ఎస్‌పిఎల్, అసిస్టెంట్ ఎస్ పి ఎల్, విద్యార్థుల విభాగాల వారీగా హౌసెస్ లీడర్లల నియామక ప్రక్రియ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ప్రతిభతో పాటు, నాయకత్వ ప్రతిభను కూడా కనబరచాలని సూచించారు. కార్యక్రమాల నిర్వహణలో, తమ విద్యార్థుల జట్లను నడిపించడంలో ఉత్సాహాన్ని చూపుతూ, సమన్వయంతో వ్యవహరిస్తూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ఆదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 16(వార్త):** పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల లో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు.అదృశ్య కాంతి లో భాగమైన ఇన్ఫ్రా రెడ్ కిరణాల నుంచి ఓజోన్ పొర భూమిని, అలాగే భూమిపై నివసించే జీవజాతులను కప్పి కాపాడుతున్నట్టుగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తు , ఆక్సిజన్ మాలిక్యుల్ ఫ్రీ గా ఉండే ఒక ఆక్సిజన్ పరమాణువుగా విడిపోవటానికి అదృశ్య కాంతి లోని ఇన్ఫ్రా రెడ్ కిరణాలు కారణమని అటువంటి పరిస్థితులు భూమిపై నివసిస్తున్న ప్రజల అజ్ఞానం చేత అవివేకం చేత చేసే వివిధ కార్యక్రమాల వలన కాలుష్య కారకమైనటువంటి అనేక రకాల ఉద్గారాలు వెలువటం ద్వారా ఓ 3 అనేది ఓ 2గా మార్పు చెంది ఓజోన్ పొరకు రంధ్రాలు ఏర్పడే పరిస్థితి కలుగుతుందని దీనిని తప్పించుకోవాలంటే భూమిపై ఉండే ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, ఆ అంశాన్ని ప్రజలందరిలోనూ ముఖ్యభాగమైనా విద్యార్థినీ విద్యార్థులు వారి వారి ఆవాస ప్రదేశాలలో ప్రజలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించేలా చేయాలని, కార్యక్రమంలోని వక్తలు తెలియజేశారుఈ సందర్భంగా ఓ 3 ( ఓజోన్ పొర ) ఆకృతి లో విద్యార్థులు కూర్చున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యం లో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం ను జరిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విద్యార్థులకు ఓజోన్ పొర అవశ్యకత, సూర్యుని నుండి వెలువడేఅతి నీలోలోహిత కిరణాలు నుండి మానవాళి నీ ఓజోన్ రక్షిస్తుంది అని ఓజోన్ పరిరక్షణ కు వాతావరణం కాలుష్యం వెదజల్లకుండా పరి రక్షించాలని మొక్కలు నాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్యోధన శివకుమార్ సీతమ్మ, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోలిగాం, ఆవరణలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల కుమారి అధ్యక్షతన జరిగింది. విద్యార్థులు గొడుగులు కప్పుకుని వలయాకారంలో కూర్చున్నారు. గొడుగుకు రంధ్రం పడితే మనిషి వర్షం మరియు ఎండ నుండి ఎలాగైతే రక్షణ పొందలేడో అలాగే ఓజోన్ పొరకు రంధ్రం ఏర్పడితే మానవ మనుగడకు రక్షణ ఉండదని ప్రధానోపాధ్యురాలు ప్రమీల కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర నాథ్ పట్నాయక్, జ్యోతి, నిలీప్, పాపారావు, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, ధర్మరాజు, రామ్మోహన్ రావు,అమిత, రేణుక, దేవకీ , చంద్రవదన ఉప్పాడ పాపారావు, అమిత, కోటేశ్వర రావు, బర్ష ప్రధాన్ పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టాలని నిరసన

**జలుమూరు, సెప్టెంబర్ 16(వార్త):** జలుమూరు మండలం అందవరంలో పరిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతూ మంగళవారం రోడ్డుపై బైఠాయించారు. అందవరం, రామకృష్ణాపురం, గొల్లపేట గ్రామాలలో రోడ్డుపై మురుగునీరు నిల్వ వల్ల దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్లుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో నడవలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఆర్వోబీ కాలనీకి గౌతు పేరు పెట్టాలి



**పలాస, సెప్టెంబర్ 16(వార్త):** ఆర్వోబీ కాలనీకి గౌతూ పేరు పెట్టాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబు అన్నారు. సలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు టీడీపీ నాయకులంతా ఆర్వోబీ నిర్వాసితుల స్థలాన్ని పరిశీలించి మంగళవారం లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస–కాశీబుగ్గ ఆర్ ఓ బి లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాన్ని గౌతు రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్వాసితులతో వారికి కేటాయించిన స్థలం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.పలాసకు కీలకమైన సమస్య రైల్వే బ్రిడ్జ్ అని ఎమ్మెల్ శిరీష ఆధ్వర్యంలో శరవేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. లబ్ధిదారులను ఆదుకుంటామన్నారు. కాలనీలో పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించడమే ఎమ్మెల్యే శిరీష లక్ష్యమని అన్నారు. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, మల్లిపెద్ది చిన్ని, అంబటి కృష్ణమూర్తి, ఫైల్ చక్రధర్, కొత్త సత్యం తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546